

# అంబేద్కర్ ఆలోచనల్ని ముందుకు తీసుకెళ్లాలి

డాబాగార్డెన్స్, డిసెంబర్ 9 (ప్రభన్యూస్) : దళితుల హక్కుల సాధన కోసం అంబేద్కర్ ఆలోచన ఫౌండేషన్ వేదికగా పరిష్కారం కోసం చేస్తుందని రాష్ట్ర అధ్యక్షులు పినిపె రామకృష్ణ పేర్కొన్నారు. ఇటీవల అనారోగ్యానికి గురైన రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు బైపా అరుణ్‌కుమార్‌ను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ ఆలోచన విధానాన్ని సమాజంలోకి తీసుకువెళ్లాలన్నారు. కార్యక్రమంలో న్యాయవాదులు వి.చిన్నారావు, కందిరి రాము, శశికళ, టి.బోసుబాబు, కోటేశ్వరరావు, హిమామాళిని, నాగకుమారి, కన్యాకుమారి తదితరులు పాల్గొన్నారు.

## సింహాచలం ఆంధ్రప్రభ

సింహాచలం, ఎన్.ఎ.డి., గోపాలపట్నం, వేపగుంట, అడవివరం, పెందుర్తి

## వినోద్‌నగర్ సమస్యల పరిష్కారానికి వినతి



ఎన్ఎడి, డిసెంబరు 9 (ప్రభ న్యూస్) : జీవీఎంసీ 90వ వార్డులో వున్న పలు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ 90వ వార్డు వైఎస్ఆర్ సీపీ అధ్యక్షుడు చుక్క ప్రసాద్‌రెడ్డి నేతృత్వంలో వినోద్‌నగర్‌కాలనీవాసులు పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్త మళ్ల విజయప్రసాద్ క్యాంపు కార్యాలయంలో బుధవారం ఆయన్ని కలిసి వినతిపత్రం అందజేశారు. డ్రైయిన్లు, రోడ్లు, యూజీడీ పనులు అసంపూర్తిగా నిలిచిపోయాయని, వాటిని పూర్తి చేయాలని కోరారు. సానుకూలంగా స్పందించిన ఆయన అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. వార్డు ప్రధాన కార్యదర్శి దొడ్డి సతీష్, సీనియర్ నాయకులు హరికృష్ణ ప్రచార కమిటీ అధ్యక్షుడు రామకృష్ణ సత్యం, జి.అప్పారావు పాల్గొన్నారు.

## గౌరీపరమేశ్వరి సారె ఊరేగింపు



గోపాలపట్నం, డిసెంబరు 9 (ప్రభ న్యూస్) : స్థానిక 89వ వార్డు కొత్తపాలెం ఎల్లపువానిపాలెం గౌరీ మహోత్సవాల్లో భాగంగా అమ్మవారి సారెను గ్రామ పురవీధుల్లో ఊరేగించారు. గౌరీ యువజన సేవా సంఘం సభ్యులు మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా ఆనవాయితీగా అమ్మవారి సారె ఊరేగింపు అంగరంగ వైభవంగా జరుపుతున్నామన్నారు. గురువారం జరగబోయే అమ్మవారి మహోత్సవం సందర్భంగా మధ్యాహ్నం 12 గంటలకు అన్నసమారాధన కార్యక్రమం జరుగుతుందన్నారు. భారీ ఎత్తున మహిళలు పాల్గొని అమ్మవారి సారెను గ్రామపురవీధుల్లో ఊరేగించారు. ఈ కార్యక్రమంలో గౌరీ సేవా సంఘం ప్రెసిడెంట్ దొడ్డి రవి, సెక్రటరీ బి.గోవింద్, కె.సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## ముదపాకలో ఉచిత వైద్యశిబిరం

పెందుర్తి, డిసెంబరు 9 (ప్రభ న్యూస్) : ముదపాక గ్రామస్తుల ఆధ్వర్యంలో ఉచితవైద్యశిబిరాన్నినిర్వహించారు. నగరంలోవున్నగీతం ఆస్పత్రి వైద్యబృందం ఈ వైద్య శిబిరంలో పాల్గొని గ్రామస్తులకు ఉచిత సేవలు అందజేశారు. సుమారు 500 మందికిపైగానే వైద్య పరీక్షలు జరిపి ఉచితంగా అన్ని రకాల వ్యాధులకు మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ముదపాక గ్రామపెద్దలు పిల్లా జగన్నోహనపాత్రుడు, ముదపాక గ్రామ యువజన రైతు విభాగం నాయకులు ముదపాకశివ, గొరపల్లి సత్యనారాయణ, ముదపాక రమేష్, పిల్లా వెంకటేష్, బొర పైడిరాజు, నీలాపు అప్పారావు, సాలాపు అప్పలరాజు, పిల్లా నరసింహపాత్రుడు, గీతం ఆస్పత్రి క్యాంపు కో-ఆర్డినేటర్ కాగిత ముత్యాలనాయుడు, గీతం ఆస్పత్రి వైద్య బృందం పాల్గొన్నారు. ఈ శిబిరం అనంతరం వైద్య పరీక్షలు చేసుకున్న అందరికీ అన్నవితరణ కార్యక్రమాన్ని చేపట్టారు.



# వైఎస్సార్ క్రికెట్ టోర్నీ పోస్టర్ ఆవిష్కరణ

పెందుర్తి, డిసెంబరు 9 (ప్రభ న్యూస్) : పెందుర్తి బృందావన్ గార్డెన్ పార్క్‌లో బుధవారం వైఎస్ఆర్ క్రికెట్ టోర్నీ బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా 97వ వార్డు అధ్యక్షుడు ఎల్.బి.నాయుడు మాట్లాడుతూ 97వ వార్డు కార్పొరేటర్ అభ్యర్థి శరగడం చినఅప్పలనాయుడు ఆర్థిక సహాయంతో ఈ క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించడం జరిగిందని, ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి జన దినాన్ని పురస్కరించుకుని ఘనంగా జరిగే ఈ క్రికెట్ మ్యాచ్‌లు యువతకు మంచి అవకాశమని, వీటిని వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు గొర్లె రామ్‌నాయుడు, అవగడ్డ సోమినాయుడు, లాలం అప్పలనాయుడు, పి.జగ్గారావు, ఎర్ర అప్పారావు, అల్లం అప్పారావు, ఎస్.అప్పారావు, దాసరి సాయి, రాము, ఒ.కె.రాజు తదితరులు పాల్గొన్నారు.



### రుణాలు

# సద్వినియోగం చేసుకోవాలి

**ప్రముఖ సామాజిక వేత్త నందవరపు సోములు**



గోపాలపట్నం, డిసెంబర్ 9(ప్రభ న్యూస్): సంఘాలు పొందుతున్న రుణాలను సభ్యులు సద్వినియోగం చేసుకోవాలని ప్రముఖ సామాజిక వేత్త నందవరపు సోములు అన్నారు. స్థానిక పద్మనాభనగర్‌లో బుధవారం ఏర్పాటు చేసిన ప్రభుత్వ సహాయాన్ని ఆయన సంఘ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా సభ్యులను ద్దేశించి మాట్లాడుతూ పొదుపు సంఘాల సభ్యులకు వస్తున్న ప్రభుత్వసాయం సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ప్రభుత్వం నుండి రుణాలు అందుకుం టున్న సభ్యులు నగదును అప్పులు తీర్చడానికి కుటుంబ అవసరాలకు ఉపయోగించే కంటే సొంత వ్యాపారాలు ప్రారంభిస్తే ఆర్థికాభివృద్ధి ఉంటుందన్నారు. పొదుపు నగదును సద్వినియోగపరచడం వలన ప్రస్తుత ప్రభుత్వాలు వ్యాపార కార్యక్రమాలకు అందిస్తున్న ప్రోత్సాహం కూడా తోడైతే అభివృద్ధి సాధించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో స్థానిక మహిళా మండలి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి సాయం



పెందుర్తి, డిసెంబరు 9 (ప్రభ న్యూస్) : పెందుర్తి మండలం తహశీల్దార్ కార్యాలయంలో ఆఫీస్ సబార్డినేట్‌గా పని చేస్తున్న బెల్లాన గురువులు మంగళవారం ఆకస్మికంగా మృతి చెందారు. ఈ విషయం తెలిసి ఆపదలో వున్న అతని కుటుంబానికి ఎంతో కొంత అండగానిలవాలనే ఉద్దేశ్యంతో రెవెన్యూ ఉద్యోగులు ఆంధ్ర ప్రదేశ్ రెవెన్యూ ఎంప్లాయీస్ సర్వీసెస్ అసోసియేషన్ జిల్లా కార్యవర్గం ద్వారా పది వేల రూపాయలను మృతుని కుటుంబ సభ్యులకు అందజేసి, ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. వారి కుటుంబానికి ప్రభుత్వం నుంచి రావాల్సిన బకాయిలు, ఉద్యోగం వగైరా అన్నీ సకాలంలో విడుదల అయ్యేందుకు తగిన సహాయ సహకారాలు అందిస్తామని భరోసా కల్పించడం జరిగిందని యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బి.వి.రవికుమార్, వై.శ్యామ్‌కుమార్ ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ ఎంప్లాయీస్ సర్వీసెస్ అసోసియేషన్, విశాఖపట్నం జిల్లా కార్యవర్గం తరపున జిల్లా వైస్ ప్రెసిడెంట్ ఎం.వి.సుబ్బారావు, జాయింట్ సెక్రటరీ వై.వేణుగోపాల్‌రెడ్డి, 4వ తరగతి ఉద్యోగుల జిల్లా అధ్యక్షుడు నమ్మి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.


## ఎస్ఎస్ఎఫ్ లిమిటెడ్

సిఐఎన్:ఎల్05001ఎపి1968పిఎల్‌సి094913
నమోదిత కార్యాలయం: ఓపెల్స్ ది ఐకానిక్, ఇ.నెం. 9-29-7/2, ఫ్లాట్ నెం. 102, బాలాజీనగర్, సిరిపురం, విశాఖపట్నం- 530003, ఆం.ప్ర. ఇండియా.ఫోన్ నెం.0891-2564450,
ఇ-మెయిల్ : ssflimited@yahoo.co.in వెబ్‌సైట్: www.sssflimited.com

### 52వ వార్షిక సర్వసభ్య సమావేశం యొక్క ప్రకటన

ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ మరియు సెక్యూరిటీస్ ఎక్స్చేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా వారిచే జారీ చేయబడిన సర్క్యులర్లు వరుసగా తేది: 5 మే, 2020 మరియు 12 మే, 2020 తో చదువుకొనే కంపెనీల చట్టం 2013 మరియు అందులో చేయబడిన నియమావళి యొక్క వర్తించే నిబంధనలు అనుసరించి వీడియో కాన్ఫరెన్సింగ్ (విసి) / ఇతర ఆడియో విజువల్ పద్ధతులు (ఓఎవిఎం) విసి / ఓఎవిఎం ద్వారా కంపెనీ యొక్క 52వ వార్షిక సర్వసభ్య సమావేశం (ఎజిఎం) 31వ రోజు డిసెంబరు, 2020న ఉ.11.00 గం.లకు జరుగును.

పై సర్క్యులర్లను అనుసరించి వార్షిక నివేదిక 2019-20తోపాటు ఎజిఎం యొక్క నోటీసు కంపెనీ / ఆర్‌టిఎ / డిపాజిటరీలతో నమోదు కాబడిన వారి ఇ-మెయిల్ ఐడిలకు సభ్యులందరికీ ఇ-మెయిల్ ద్వారా 9 డిసెంబరు, 2020న పంపబడినవి. వార్షిక నివేదికతోపాటు నోటీసు కంపెనీ యొక్క వెబ్‌సైట్ అనగా www.ssflimited.com మరియు కంపెనీల యొక్క ఈక్విటీ వాటాలు లిస్ట్ అయిన స్టాక్ ఎక్స్చేంజ్ యొక్క వెబ్‌సైట్ అనగా మెట్రో పాలిటన్ స్టాక్ ఎక్స్చేంజ్ ఆఫ్ ఇండియా https://www.msei.in/ వద్ద కూడా అందుబాటులో కలవు. కంపెనీలు (యాజమాన్య మరియు పరిపాలన) రూల్స్ 2014 తో చదువుకొనే కంపెనీ చట్టం 2013 యొక్క సెక్షన్ 108 మరియు సెబీ (ఎల్‌ఓడిఆర్) రెగ్యులేషన్స్ 2015 యొక్క రెగ్యులేషన్ 44 అనుసరించి సిడిఎస్ఎల్ ద్వారా 52వ ఎజిఎం యొక్క నోటీసులో పేర్కొన్న విధంగా వ్యాపార ఐటంలు నిర్వర్తించుట కొరకు ఎలక్ట్రానిక్ విధానం ద్వారా వారి ఓట్లు వేయుటకు తన సభ్యులకు ఇ-ఓటింగ్ సదుపాయాన్ని కంపెనీ కల్పించినది. వార్షిక నివేదికతోపాటు నోటీసు కంపెనీ యొక్క రిజిస్ట్రార్ మరియు వాటా బదిలీ ఏజెంట్ (ఆర్‌టిఎ) వారితో అందుబాటులోగల ఇ-మెయిల్ చిరునామాలు కలిగిన వాటాదారులకు ఎలక్ట్రానిక్ విధానం ద్వారా పంపబడినవి.

**చట్టాన్ని అనుసరించి వివరాలు దిగువ ఇవ్వబడినది:**

ఎ) రిమోట్ ఇ-ఓటింగ్ **28.12.2020న ఉ.9.00** గం.లకు ప్రారంభమగును మరియు **30.12.2020న సా.5.00** గం.లకు ముగియును. రిమోట్ ఇ-ఓటింగ్ సదరు తేదీ మరియు సమయం తరువాత అనుమతించబడదు.

బి) **కటాఫ్ తేదీ అనగా 24.12.2020** నాటికి సభ్యుల / లబ్ధిదారుల రిజిష్టరులో పేర్లు ఉన్న ఏ వ్యక్తి అయినా రిమోట్ ఇ-ఓటింగ్ యొక్క సదుపాయం వినియోగించుకొనుట అదేవిధంగా ఎజిఎం వద్ద ఓటు వేయుటకు హక్కు కలిగి ఉంటారు.

సి) ఎజిఎం నోటీసు పంపిన తరువాత, అయితే కటాఫ్ తేదీకి ముందు కంపెనీ సభ్యులయిన ఏ వ్యక్తి అయినా అతని / ఆమె ఫోలియో నెం. / డిపిఐడి మరియు క్లయింట్ ఐడి పేర్కొనుట ద్వారా btschennai@gmail.com వద్ద అభ్యర్థన పంపుట ద్వారా లాగిన్ యోగ్యతలు పొందగలరు. ఇ-ఓటింగ్‌కు సంబంధించి ఏవేని సందేహాలు లేదా వివాదాలు కొరకు తరచుగా అడుగు ప్రశ్నలు ("ఎఫ్ఎక్యూలు") మరియు హెల్ప్ సెక్షన్ క్రింద www.evotingindia.com వద్ద అందుబాటులోగల ఇ-ఓటింగ్ మాన్యువల్ పరిశీలించగలరు లేదా helpdesk.evoting@cdslindia.com నకు మెయిల్ పంపగలరు.

డి) రిమోట్ ఇ-ఓటింగ్ లేదా ఎజిఎం జరుగు సమయంలో ఇ-ఓటింగ్ విధానం ద్వారా వారి ఓటు హక్కు వినియోగించుటకు ప్రక్రియ కొరకు ఎజిఎం నోటీసు పరిశీలించవలసినదిగా సభ్యులను కోరడమైనది.

ఇ) రిమోట్ ఇ-ఓటింగ్ ద్వారా అతని / ఆమె ఓటు హక్కు వినియోగించుకున్న తరువాత కూడా విసి ద్వారా ఎజిఎంలో సభ్యులు పాల్గొనవచ్చును. అయితే ఎజిఎం వద్ద మరొకసారి ఓటు వేయుటకు అనుమతించబడరు.

ఎజిఎం జరుగు సమయంలో వారి అభిప్రాయాలు తెలియజేయుట లేదా ప్రశ్నలు అడగదలచిన సభ్యులు వారి పేరు, డిపిఐడి మరియు క్లయింట్ ఐడి / ఫోలియో నెం., పాన్, మొబైల్ నెం. మరియు వాటాలు (ssflimited@yahoo.co.in) వద్ద పేర్కొంటూ వారి నమోదిత ఇ-మెయిల్ చిరునామాల నుండి **సమావేశానికి కనీసం 72 గంటల ముందు** వారి అభ్యర్థన పంపుట ద్వారా ఉపన్యాసకులుగా తమంతటతాము నమోదు చేసుకొనగలరు. ఉపన్యాసకులుగా తమంతటతాము నమోదు చేసుకున్నవారు ఎజిఎం జరుగు సమయంలో వారి అభిప్రాయాలు వ్యక్తపరచుట / ప్రశ్నలు అడుగుటకు అనుమతించబడతారు. ఎజిఎం కొరకు అందుబాటులోగల సమయంపై ఆధారపడి ఉపన్యాసకుల సంఖ్య పరిమితం చేయు హక్కు కంపెనీ కలిగిఉన్నది.

బోర్డు ఉత్తర్వు మేరకు
సం/-
ప్రదేశం : విశాఖపట్నం
తేది : 09.12.2020
వి.పద్మనాభం, మేనేజింగ్ డైరెక్టర్